

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
శుక్రవారం | డిసెంబర్ 01 2023 | www.navatelangana.com



ముగిసిన పోలింగ్

- రంగారెడ్డి జిల్లాలో సుమారు 56.85 శాతం ఓటింగ్
- వికారాబాద్‌లో 69.79 శాతం
- పలుచోట్ల మొరాయించిన ఈవీఎంలు
- పలు ప్రాంతాల్లో ఘర్షణ వాతావరణం
- సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు తరలిన ఓటర్లు
- కొన్ని చోట్ల రాత్రి వరకూ పోలింగ్
- అర్బన్‌లో తగ్గిన ఓటింగ్
- ఓటు వేసిన రాజకీయ, సినీ ప్రముఖులు
- చేవెళ్లలో మంత్రి సబితాఇంద్రారెడ్డి, తాండూర్‌లో పట్నం మహేందర్‌రెడ్డి
- మంచాల మండలంలో ఓటేసి సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య
- ఎన్నికల నిర్వహణను పరిశీలించిన కలెక్టర్లు
- కేంద్రాల వద్ద భారీ బందోబస్తు



ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పోలింగ్ ప్రశాంత వాతావరణంలో ముగిసింది. పలుచోట్ల చిన్న చిన్న ఘటనలు మినహాయిస్తే జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. గ్రామాల్లో ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరారు. అయితే కొన్నిచోట్ల ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ ఆలస్యంగా మొదలైంది. పలు చోట్ల సాయంత్రం ఓటర్లు కేంద్రాలకు రావడంతో రాత్రి వరకూ పోలింగ్ సాగింది. అర్బన్‌లో పోలింగ్ బాగా తగ్గింది. రాజకీయ, సినీ ప్రముఖులు, అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. యువ ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

2లో...

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి



ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పోలింగ్ వివరాలు

నియోజకవర్గం	పోలింగ్ శాతం
ఇబ్రహీంపట్నం	63.59
ఎల్ బీ నగర్	43.59
మహేశ్వరం	53.14
రాజేందర్‌నగర్	44.30
శేరిలింగంపల్లి	48.60
చేవెళ్ల	63.90
కల్వకుర్తి	64.05
షాద్‌నగర్	73.54
వికారాబాద్	68.1
పరిగి	69.34
తాండూరు	71.2
కొండంగల్	70.5







పోలింగ్ ప్రక్రియ పరిశీలన

- ఓటు వేసిన కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని సంగేమ్ లక్ష్మి బాయి ఉన్నత పాఠశాలలోని 138 పోలింగ్ కేంద్రంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఓటు వేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో ఉదయం 7:00 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైనదని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఎన్నికలలో భాగంగా ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రజాస్వామ్యంలో ప్రశాంతంగా తమ ఓటు హక్కు



వినియోగించుకోవాలని తెలిపారు. సంగేమ్ లక్ష్మి బాయి ఉన్నత పాఠశాలతో పాటు, స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికలు) లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సిబ్బంది నిర్వహిస్తున్న పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఆయన వెంట అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, పీడబ్ల్యుడీ, పోస్టల్ బ్యాలెట్ మోడల్ అధికారిని లలితకుమారి, వికారాబాద్ ఏఆర్ఓ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో అవస్థలు



ఎన్నికల సందర్భంగా పట్నం నుంచి గ్రామాలకు వెళ్లేందుకు బస్టాండ్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమయానికి సరిపడ బస్సులు లేక ప్రయాణికులు ఎండలో అవస్థలు పడ్డారు.

నవతెలంగాణ-మొయినాబాద్

నర్కూడలో ఓటేసిన వృద్ధులు




నవతెలంగాణ - శంషాబాద్

తెలంగాణ అసెంబ్లీకి గురువారం జరిగిన ఎన్నికలలో వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల పరిధిలోని నర్కూడ గ్రామంలో వృద్ధురాలు నాన్నవాళ్ళ యాదమ్మతో పాటు కుమారుడు కృష్ణ మరో వృద్ధ మహిళ ఓటు హక్కును వినియో గించుకున్నారు.

బీఆర్ఎస్‌దే గెలుపు

- తన్వి రాజు ముదిరాజ్



నవతెలంగాణ-శంషాబాద్

రాజేంద్రనగర్ గడ్డమీద మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించడం ఖాయమని సీనియర్ నాయకులు నీరటి రాజు ముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు. స్వగ్రామం నర్కుడలో జడ్పీటీసీ తన్వి రాజుతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులతో కలిసి బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాష్‌గౌడ్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్, పార్టీ అధ్యక్షులు నీరటి శేఖర్ వార్డు సభ్యులు నీరటి మహేష్ నాయకులు ఎస్, శ్రీనివాస్, శివాజీ, కృష్ణ, అశోక్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నర్కూడలో ఓటు హక్కు వినియోగించుకున్న జడ్పీటీసీ



నవతెలంగాణ -శంషాబాద్

మండల పరిధిలోని నర్కూడ గ్రామంలో శంషాబాద్ జడ్పీటీసీ నీరటి తన్విరాజు ముదిరాజ్ తన ఓటు హక్కును గురువారం వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి టి.ప్రకాష్‌గౌడ్ గెలవ డంతో పాటు రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నీరటి మహేష్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

ఓటర్లకు ధన్యవాదాలు

- రాజేంద్రనగర్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి కర్రె శ్రీనివాస్

నవతెలంగాణ-శంషాబాద్



రాజేంద్రనగర్ నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పెద్ద షాపూర్ గ్రామానికి చెందిన కర్రె శ్రీనివాస్ పోటీ చేశారు. గురువారం ఎన్నికల తీరు పరిశీలన కోసం మండల పరిధిలోని గ్రామాలలో పోలింగ్ బూత్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా పోటీ చేసినందుకు సంతోషంగా ఉందని అన్నారు. గెలుపోటములు సహజమేనని అన్నారు. ఓటు హక్కు వినియోగించుకుని రాజ్యాంగ విలువలను కాపాడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

ముగిసిన పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)



రంగారెడ్డి జిల్లాలో సాయంత్రం 5 గంటల వరకు 56.85 శాతం పోలింగ్ నమోదైంది. వికారాబాద్‌లో జిల్లాలో 69.79శాతం నమోదైంది. అయితే పూర్తి సమాచారం వస్తే ఇది పెరిగే అవకాశం ఉంది. పోలింగ్ ప్రారంభంలో ఇబ్రహీంపట్నం, తాం డూరులో ఈవీఎంలు మొరాయించడంతో కొద్ది సమ యం పాటు పోలింగ్ నిలిపివేశారు. దీంతో ఓటర్లు వెనుదిరిగిన పరిస్థితి నెలకొంది. ఇలా కొన్ని పోలింగ్ కేంద్రాల్లో సాంకేతిక లోపాలు తలెత్తినప్పటికీ.. సమస్యను తొందరగా పరిష్కారించారు.

రంగారెడ్డి జిల్లాలోని 8 నియోజకవర్గాల్లో సుమారు 57శాతం పోలింగ్ జరిగింది. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 44.3శాతం మాత్రమే శాతం ఓటింగ్ జరిగింది. ఉదయం వేగంగా జరిగిన ఓటింగ్ సాయంత్రానికి మందగించింది. చేవెళ్ల మండలంలోని ఆలూరు ఊరెళ్ళ, రేగడిగానాపూర్, తదితర గ్రామాలలో రాత్రి 7:30 వరకు పోలింగ్ కొనసాగింది. ఇబ్రహీంపట్నంలోని ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని రాత్రి వరకు ఓటింగ్ కొనసాగింది. మహేశ్వరంలో రావిరాలలో 8గంటల వరకు పోలింగ్ కొనసాగింది. మహేశ్వరం నియోజకవర్గంలో ఉదయం నుంచి 58శాతం ఓటింగ్ జరగక ఉదయం నుంచి ఓటర్లు ఓటింగ్ వేసేందుకు బారులు తీరారు. కొన్ని చోట్ల రాత్రి వరకు ఓటింగ్ కొనసాగింది. శేరిలిం గంపల్లిలో ఉదయం 9గంటల వరకు వేగంగా జరిగిన పోలింగ్ మధ్నాహ్యం, సాయంత్రానికి ఒక్కసారిగి పడిపోయింది. అర్బన్ ప్రాంత ఓటర్లు ఓటు వేసేందుకు ఆసక్తి చూపలేదు.

వికారాబాద్ జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో మొత్తం.69.79శాతం ఓటింగ్ జరిగింది. పరిగిలో 69.34, వికారాబాద్‌లో 68.1, తాండూరులో 71.2, కొడంగల్‌లో 70.5శాతం ఓటింగ్ జరిగింది. పరిగిలో ఉదయం 9గంటల వరకు పోలింగ్ మందకోడిగా జరిగింది. అనంతరం వేగంగా పుంజుకుంది. అయితే గత ఎన్నికలతో పోలిస్తే ఈ సారి ఓటింగ్ శాతం తగ్గింది. పరిగిలో పలుచోట్ల క్యూలైన్‌లో ఓటర్లు ఉండడంతో రాత్రి వరకు ఓటింగ్ కొనసాగింది. కొడంగల్ నియోజకవర్గంలో సాయంత్రం 5 గంటల వరకు 70.5 శాతం నమోదైంది.

పలు చోట్ల రాజకీయ ఘర్షణలు

జిల్లాలో పలు చోట్ల రాజకీయ ఘర్షణలు చోటు చేసుకున్నాయి. పోలింగ్ సమయంలో ఓటర్లు ప్రలోబాలకు గురిచేస్తున్నారని ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. మణికొండలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల మధ్య, రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ పరిధిలోని సులేమాన్‌నగర్‌లో ఎంఐఎం, కాంగ్రెస్ నాయకుల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. అత్తాపూర్‌లోని ఓ పోలింగ్ బూత్ వద్ద బీఆర్ఎస్, బీజేపీ నాయకుల మధ్య వాగ్వివాదం జరిగింది. మణికొండలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య గొడవ జరిగింది. డబ్బులు పంపిణీ చేశారనే కారణంతో గొడవకు దిగారు. దాంతో పోలీసులు లాఠీచార్జి చేశారు. నాయకులు కూర్చిలు, టేబుల్స్ ధ్వంసం చేశారు. ఇబ్రహీంపట్నం లో పలు గ్రామాల్లో ఈవీఎంలు మొరాయించాయి. కాంగ్రెస్, నాయకుల మధ్య గొడవలు జరిగాయి. వికారాబాద్ జిల్లా తాండూర్‌లో సాయిపూర్‌లో కాం గ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. తాండూర్ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పీఏపై డబ్బులు పంపిణీ చేశారనే కారణంతో దాడి చేశారు. కరణ్‌కోట్‌లో డబ్బులు పంపిణీ చేయగా.. పోలీసుల రాకతో వారు పరారు అయ్యారు. పరిగి నియోజకవర్గంలోని చౌడపూర్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య ఘర్షణ జరగగా పోలీసులు స్వల్ప లాఠీచార్జి చేశారు.

జిల్లాలో పోలింగ్‌లో పాల్గొన్న ప్రముఖులు

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రాజకీయ, సినీ ప్రముఖులు ఓట్లు వేశారు. కొడంగల్‌లోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో సౌత్ వింగ్ పోలింగ్ బూత్ నెంబర్ 237లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. చెవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్లలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. తాండూర్‌లో మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. మంచాల మండలం చెన్నారెడ్డిగూడ గ్రామంలో సీపీఐ(ఎం) ఇబ్రహీంపట్నం అభ్యర్థి పగడాల యాదయ్య తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉప్పర్‌పల్లి లో మాజీ సీఎస్ సోమేష్‌కుమార్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయా నియోజకవర్గాలో ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. షాద్‌నగర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి సినీ నిర్మాత బండ్ల గణేష్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మణికొండ ప్రభుత్వ పాఠశాలలో హిరో వెంకటేశ్, సింగర్ సునీత, మిమిక్రి ఆర్టిస్టు శివారెడ్డి తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. అలాగే అన్ని నియోజకవర్గాల్లో ఆయా పార్టీల అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కేంద్రాల వద్ద భారీ బందోబస్తు

పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు. ఆయా పార్టీ నాయకుల మధ్య గొడవలు చేసుకున్న సందర్భంలో పోలీసులు వెంటనే అలర్ట్ అయి వారికి నచ్చజెప్పారు. కేంద్రాల వద్ద 144సెక్షన్ పక్కాగా అమలు చేశారు. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.



రాజేంద్రనగర్‌లో పోలింగ్ ప్రశాంతం

- 44.3శాతం పోలింగ్ శాతం నమోదు
- మూడు చోట్ల స్వల్ప ఘటనలు
- మైలార్‌దేవ్‌పల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మూడు చోట్ల స్వల్ప ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు ఓటు వేయడానికి భారీగా క్యూ లైన్‌లో నిలబడ్డారు. ఉదయం 9 గంటల వరకే రంగారెడ్డి జిల్లాలోని అత్యధికంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 15శాతం ఓటింగ్ నమోదయింది. మధ్యాహ్నాం ఒంటిగంట వరకు 23శాతం, అదేవిధంగా మూడు గంటల వరకు 34 శాతం, సాయంత్రం ఐదు గంటల వరకు 44 శాతం ఓటింగ్ శాతం నమోదయింది. సాయంత్రం ఐదు గంటలు దాటిన తర్వాత కూడా చాలా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓటు వేయడానికి క్యూ లైన్‌లో నిలబడ్డారు. ఐదు గంటల లోపు పోలింగ్ కేంద్రంలోకి వచ్చిన వారిని అధికారులు ఓటు వేయడానికి అనుమతి ఇచ్చారు.



రాజేంద్రనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మైలార్దేవ్‌పల్లిలో ఉదయం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి మైలార్దేవ్‌పల్లిలో, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ మణికొండలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ ఉప్పర్‌పల్లిలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

స్వల్ప ఘటనలు :

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మూడు చోట్ల స్వల్ప ఘటనలు చోటు చేసుకున్నాయి. మణికొండలో బీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు లాఠీచార్జి చేసి ఇరువర్గాలను అక్కడ నుంచి చెదరగొట్టారు. అదేవిధంగా సులేమాన్ నగర్ డివిజన్‌లో ఎంఐఎం, కాంగ్రెస్ నాయకుల మధ్య స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది. దొంగ ఓట్లు వేయిస్తున్నారని ఎంఐఎం ఎమ్మెల్సీ రహమత్ బేగ్, కాంగ్రెస్ నేత ఇస్మాయిల్ మధ్య మాటల యుద్ధం జరిగింది. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలను అక్కడి నుంచి పంపించారు. పోలింగ్ ముగిసే కొద్ది నిమిషాల ముందు అత్తాపూర్ పోలింగ్ కేంద్రం వద్ద బీఆర్ఎస్, బీజేపీ నాయ కులు పెద్ద ఎత్తున నినాదాలు చేసుకున్నారు. ఇరు వర్గాల మధ్య మాటల యుద్ధం జరిగింది. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు ఇరు వర్గాలను అక్కడ నుంచి పంపించారు. ఈ స్వల్ప ఘటనలు మినహా నియోజకవర్గంలో ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది.



షాబాద్ మండలంలో ఎన్నికలు ప్రశాంతం


షాబాద్లో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య


కుమ్మరిగూడలో ఓటు వేసిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్









● 63.90 పోలింగ్ శాతం నమోదు

నవతెలంగాణ-షాబాద్

షాబాద్ మండలంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరిగింది. మండలంలో మొత్తం 46,609 మంది ఓటర్లు ఉండగా 63.90 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. అందులో యువత ఓటు హక్కును ఎక్కువగా వినియోగించుకున్నారు. తిర్మలాపూర్, రేగడిదోస్వాడ, పోలింగ్ కేంద్రాల వద్ద ఆయా పార్టీల నాయకుల మధ్య చిన్న చిన్న తగాదాలు ఏర్పడగా పోలీసులు వారిని సముదాయించి పంపించి పోలింగ్ సజావుగా జరిగే విధంగా చూశారు. షాబాద్ ఎన్నికల అధికారి చిన్నప్పల నాయుడు షాబాద్, పోతుగల్ పోలింగ్ కేంద్రాలను పర్య వేక్షించి ఎన్నికల సరళిని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల సమాస్యత్మక గ్రామాలపై ప్రత్యేక బందోబస్తు నిర్వహించి ఎన్నికలు సజావుగా జరిగేలా ఇన్స్పెక్టర్ యాదయ్యగౌడ్ చర్యలు తీసుకున్నాడు. కుమ్మరిగూడ, షాబాద్ పోలింగ్ సెంటర్లను కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్, రుద్రారం, దేవునిగడ్డ గ్రామాల్లో పోలింగ్ సెంటర్లను బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కెఎస్. రత్నం, షాబాద్, మల్లారెడ్డిగూడ గ్రామాల్లో పోలింగ్ సెంటర్లను ఎమ్మెల్యే కాలె యాదయ్య పరిశీలించారు.

– ఇబ్బందులు ఎదుర్కొన్న వృద్ధులు, వికలాంగులు

అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఓటు వినియోగించుకోవడానికి వచ్చిన వృద్ధులు, వికలాంగులకు సరియైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వృద్ధులను తీసుకుపోవడానికి వాలంటరీలు లేక వీల్ కూర్చితో సహాయంతో పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లి ఓటు వేయించారు. షాబాద్లో నడవలేని పరిస్థితుల్లో ఉన్న వృద్ధులు ఓటు వేసేందుకు పోలింగ్ బూత్ వరకు నడిచి వెళ్లి ఇబ్బందులు పడ్డారు.

–ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్

కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ అభ్యర్థి పామెన భీంభరత్ మండల పరిధిలోని కుమ్మరిగూడలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.







మంచాల మండల పరిధిలోని 23 గ్రామ పంచాయితీల్లో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన 45 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగాయి.

నవతెలంగాణ-మంచాల

పటిష్ట బందోబస్తుతో ముగిసిన పోలింగ్



నవతెలంగా-ఆదిభట్ల

పటిష్ట బందోబస్తు మధ్యన ప్రశాంత వాతావరణంలో అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగర కలాన్, ఆదిభట్ల, పటేల్గూడ, మంగలపల్లి, బొంగళూర్, రాందాస్పల్లి గ్రామాల్లో ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభించారు. ప్రారంభంలో పోలింగ్ నెమ్మదించగా, మధ్యాహ్నం తరువాత ప్రజలు బారులు తీరారు. ఒక్కసారిగా క్యూ లైన్ పెరగడంతో పాలు చోట్ల కంట్రోల్ చేయడానికి సిబ్బందికి ఇబ్బందులు తప్పలేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్కు పోటాపోటీగా ఓట్లు వేశారు. సాయంత్రం ఐదు తర్వాత లోపలికి ఓటు వేయడానికి లేనందున పట్నం నుంచి ఊర్లకి వచ్చిన వారు టెన్షన్ పడ్డారు. ఉదయం ఏడు గంటల నుంచి రాత్రి ఏడు గంటల వరకు పలు చోట్ల పోలింగ్ జరిగింది. కాంగ్రెస్కు 50శాతం, బీఆర్ఎస్కు 30 శాతం, బీజేపీ 5శాతం, సీపీఐ(ఎం)కు ఓట్లు పోలు అయినట్టు విశ్వసనీయ సమాచారం.

ప్రతి పోలింగ్ స్టేషన్లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్లు పెట్టుకుని ఆశాలు, సిబ్బంది ఉన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా టెంట్లు, తాగునీటి సదుపాయం కల్పించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ 30 శాతం పోలింగ్ కాగా, మధ్యాహ్నం నుంచి సాయంత్రం 5 వరకు 60 శాతం నమోదైంది. బీఆర్ఎస్ నేత కో-ఆప్షన్ మెంబర్ పల్లె గోపాల్ గౌడ్ విజయం తమదేనంటూ ధీమా వ్యక్తం చేశారు.

యాచారంలో సజావుగా సాగిన పోలింగ్

● ఓటు హక్కు వినియోగించుకున్న యువత, సీనియర్ సిటిజన్స్

● వృద్ధులకు వీల్ చైర్ సౌకర్యాన్ని కల్పించిన రిటర్నింగ్ అధికారి

● ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ల బందోబస్తు









నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఓటర్లు ఉదయం 7 నుంచే పోలింగ్ బూత్ల్లో ప్రజలు బారులు తీరారు. తమకు ఇచ్చిన ఓటు హక్కును వినియోగించుకున్నారు. యువత నుంచి వృద్ధుల వరకు ఓటు వేయడానికి ఉత్సాహంగా పోలింగ్ బూత్కు రావడం జరిగింది. ఓటు వేయడానికి వృద్ధులకు వీల్ చైర్ను రిటర్నింగ్ అధికారి ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ బందోబస్తు చర్యలు తీసుకుంది. మండల పరిధిలోని మేడిపల్లి, యాచారం, చౌద ర్పల్లి, గడ్డమల్లయ్యగూడ, నంది వనపర్తి, సింగారం, తాడిపర్తి, కొత్తపల్లి, మాల్, మంతన్ గౌరెల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. వివిధ పార్టీల నాయకులు తమ అభ్యర్థి తరపున ఓట్లు వేయాలని స్నేహ పూర్వకంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య మేడిపల్లి, కొత్తపల్లి, తక్కలపల్లి, గ్రామాల్లో పర్యటించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్రెడ్డి తరపున ప్రశాంత్ కుమార్ రెడ్డి గ్రామాల్లో పర్య టించారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్రెడ్డి రంగారెడ్డి తరపున రాంరెడ్డి యాచారంలో పర్యటన చేశారు. అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల దఫ్యా పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని చెప్పవచ్చు. మండల పరిధిలోని ఎంపీపీ కొప్పు సుకన్య భాష, జడ్పీటీసీ చిన్నోల్ల జంగమ్మ యాదయ్యలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఓటింగ్





● ఓటేయడానికి మొఖం చాటేసిన వలసవాసులు

● ఏసీపీ ప్రశాంత్ రెడ్డి పర్యవేక్షణలో ప్రశాంతంగా ఓటింగ్

నవతెలంగాణ-మొయినాబాద్

మొయినాబాద్ మండల కేంద్రంలో గురువారం శాసన సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఏసీపీ ప్రశాంత్ రెడ్డి పర్యవేక్షణలో పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అల్లర్లకు తావులేకుండా లేకుండా ప్రశాంతంగా ముగిసాయి. ఎమ్మెల్యే కాలే యాదయ్య మండలంలోని నాగిరెడ్డిగూడా గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించేందుకు గులాబీ కండువా ధరించి పోలింగ్ కేంద్రానికి హాజరైనందున కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఆగ్రహంతో చిన్నపాటి తోపులాట చోటు చేసుకుంది. దీంతో ఎమ్మెల్యే యాదయ్య కారు అద్దాలకు తగులగా, వెంటనే ఆయన అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం రెండు గంటల వరకు ఓటింగ్ కేంద్రాలు కిక్కిరిసాయి. రెండు నుంచి 5 గంటల వరకు ఓటర్ల తాకిడి తగ్గడంతో ఆశించిన స్థాయిలో పోలింగ్ నమోదు కాలేదని మండల తహసీల్దార్ గౌతమ్కుమార్ అన్నారు. సాయంత్రం 5 గంటల వరకు హాజరైన ఓటింగ్ శాతం 63.9శాతం నమోదైనట్టు తెలిపారు. ఓటింగ్ కేంద్రాలలో ఓటర్లను ప్రశ్నించగా మెజారిటీ ఓటర్లు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపారు. రెండవ స్థానంలో బీఆర్ఎస్, మూడవ స్థానంలో బీజేపీ, నాలుగవ స్థానంలో బీఎస్పీగా ఓటర్లు తెలిపారు. మొత్తం మీద పెద్ద కొద్ది రోజులుగా మొదలైన శాసనసభ ఎన్నికల వేడి నేటితో ప్రశాంతంగా ముగిసింది.

బస్సులు లేక బస్‌స్టాండ్‌లోనే ఓటర్ల తిప్పలు

నవతెలంగాణ-మొయినాబాద్

పట్టణాల నుంచి తమతమ గ్రామాల్లో ఓటు హక్కును వినియోగించుకునేందకు వెళ్లతున్న ఓటర్లకు బస్సులు రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బస్సు సౌకర్యం కూడా కల్పించకపోవడంతో పలువురు విమర్శించారు.





శంకర్‌పల్లిలో 74.27శాతం పోలింగ్

నవతెలంగాణ-శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మండలంలో 74.27శాత శాతం పోలింగ్ నమోదైనట్లు శంకర్‌పల్లి తహసీల్దార్ సురేందర్ తెలిపారు. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు 69 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాం తమైన వాతావరణంలో ఓటు హక్కును ఓటర్లందరూ తమ ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. మండలంతో పాటు మున్సిపల్‌లో ఏలాంటి ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్ జరిగింది. శంకర్‌పల్లి సీఐ వినాయక రెడ్డి, మోకిలా సీఐ నరేష్, డిటెక్టివ్ సీఐ నటరాజ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. శంకర్పల్లి మండలంలో మొత్తం ఓటర్లు 64,341 మంది కాగా అందులో పురు షులు 32,221 కాగా స్త్రీలు 32,120 మంది ఉన్నారు. అధికారుల నిర్లక్ష్యం ఓటర్లకు ఓటర్ స్లిప్పులు అందలేదు.

శంకర్‌పల్లిలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఓటర్ లిస్టులో సక్రమంగా నమోదు చేయకపోవడంతో మున్సిపల్‌లో ఉన్న పేర్లు గ్రామాల్లోని ఓటర్ లిస్టులో ఉండటంతో ఓటర్లు నానా ఇబ్బందులకు గురయ్యారు.







ప్రశాంతంగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికలు

నవతెలంగాణ-చేవెళ్ల

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు చేవెళ్లలో ప్రశాంతంగా ముగిశాయి. గురువారం జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలు చేవెళ్ల మండలంలో ఎక్కడ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయి. చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని చేవెళ్ల మండలంలోని ఆలూరు ఊరెళ్ళ రేగడిగానాపూర్ తదితర గ్రామాల్లో రాత్రి 7: 30 వరకు పోలింగ్ కొనసాగింది. చేవెళ్ల నియోజకవర్గ పరిధిలో 74శాతం శాతం ఓటింగ్ నమోదైంది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ కొనసాగింది. ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 298 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాలు ఆయా మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల్లో ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో ఆన్‌లైన్ వెబ్‌క్యాస్టింగ్ నిర్వహించారు. పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేశామని చేవెళ్ల ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సాయిరాం తెలిపారు. చేవెళ్ల ఏసీపీ ప్రశాంత్ రెడ్డి నేతృత్వంలో ఎన్నికల



బందోబస్తు నిర్వహించారు. ఎన్నికలు జరుగుతున్న తీరును చేవెళ్ల మండలంలోనీ పలు పోలింగ్ కేంద్రాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులు యాదయ్య, పామెన భీంభరత్‌లు పరిశీలించారు.

ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులు

చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నాయకులు తమ ఓటు హక్కును వినియోగించారు. రాష్ట్ర మంత్రి సబితాఇంద్రారెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి తన స్వగ్రామమైన కౌకుంట్లల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా చేవెళ్ల మండల కేంద్రంలో చేవెళ్ల ఎంపీపీ మల్‌గారి విజయలక్ష్మి రమణారెడ్డి జడ్పీటీసీ సభ్యురాలు మాలతి కృష్ణారెడ్డిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



మహేశ్వరంలో ప్రశాంతంగా అసెంబీ ఎన్నికల పోలింగ్





నవతెలంగాణ-మహేశ్వరం

మహేశ్వరం మండలంలో గురువారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం నుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు ఓటు వేసేందుకు బారులు తీరారు. సాయంత్రం వరకు ఓటు వేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. సాయంత్రం వరకు ఓటింగ్ శాతం 58.14 శాతం నమోదైనట్టు అధికార్లు వెల్లడించారు. ఇంకా ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్ రెడ్డి, పోలింగ్ బూత్‌లను పరిశీలించి, పోలింగ్ సరళిని తెలుసుకున్నారు.

కందుకూరు మండలంలో ప్రశాంతంగా పోలింగ్

- ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్
- మహేశ్వరం నియోజకవర్గంలో 53.14 శాతం పోలింగ్

నవతెలంగాణ-కందుకూరు

కందుకూరు మండలంలో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. మీర్ ఖాన్‌పెట్ గ్రామంలో ఈవీఎం మిషన్‌లు అరగంట పాటు సతాయించాయి. మహేశ్వరం నియోజకవర్గంలో గురువారం సాయంత్రం 5 గంటలకు అందిన సమాచారం ప్రకారం 53/ 14 శాతం పోలింగ్ జరిగింది. అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మీర్‌ఖాన్‌పేట, ఆకుల మైలారం, నేదునూరు గ్రామాల్లో ఐదు గంటల తర్వాత కూడా ఓటర్లు లైన్‌లో నిలిచి ఉన్నారు.





కందుకూరు మండలంలోని సరస్వతిగూడలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, ఆమె వెంట జడ్పీటీసీ జంగారెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షులు విజేందర్ రెడ్డి



కందుకూరు మండలంలోని నేదునూరు గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్న జడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకులు



నవాబుపేట్ మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



నవతెలంగాణ-నవాబుపేట్

మండలంలోని గ్రామాల్లో మధ్యాహ్నం వరకు నిదానంగా కొనసాగిన పోలింగ్ మధ్యాహ్నం తర్వాత వేగంగా పోలింగ్ కొనసాగింది. పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి, కాలే యాదయ్య చించల్‌పేట్ గ్రామంలోని ప్రభుత్వ స్కూల్ పోలింగ్ సెంటర్‌లో ఓటు హక్కును కుటుంబసమేతంగా వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి స్వగ్రామం పులమామిడిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రశాంతంగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికలు







- తాండూరులో 71.30 శాతం ఓటింగ్ నమోదు
- ఓటు హక్కును వినియోగించుకున్న వివిధ పార్టీల అభ్యర్థులు, ఓటర్లు
- పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో

ఎం.శ్రీనివాసరావు

నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. తాండూరు నియోజకవర్గంలో 71.30 శాతం పోలింగ్ శాతం నమోదైనట్టు అధికారులు తెలిపారు. తాండూరు నియోజకవర్గంలో 269 పోలింగ్ స్టేషన్లలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. నియోజకవర్గంలోని వివిధ పోలింగ్ సెంటర్లను తాండూరు ఎన్నికల అధికారి శ్రీనివాసరావు సందర్శించి పోలింగ్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో ప్రజలు బారులు తీరి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కుటుంబ సమేతంగా ఓటు వేసిన రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-కొడంగల్

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కొడంగల్‌లో కుటుంబసమేతంగా రేవంత్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొడంగల్‌లోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో సౌత్ వింగ్ పోలింగ్ బూత్ 237లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ..తెలంగాణ ప్రజలు సమయస్ఫూర్తితో ఉన్నవారని అన్నారు. అన్ని సమస్యలకూ శాశ్వత పరి



ష్కారం రావాలంటే ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రభుత్వం రావాలన్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం నీటి సమస్యలపై సామరస్యంగా పరిష్కరించుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ ఏర్పాటు చేసే ప్రభుత్వంలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఎలాంటి కుట్రలకూ లొంగిపోవద్దని తెలంగాణలో 4 కోట్ల ప్రజలకు రేవంత్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్, టీపీసీసీ ప్రతినిధి ఎండీ. యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

మర్పల్లి మండలంలో 76 శాతం పోలింగ్







- సీఐ ఆంజనేయులు పర్యవేక్షణలో ప్రశాంతంగా పోలింగ్
- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే ఆనంద్, మాజీమంత్రి ప్రసాద్ కుమార్

నవతెలంగాణ-మర్పల్లి

మండలంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 76 శాతం పోలింగ్ జరిగింది. మండలంలో మొత్తం ఓట్లు 43330 ఉండగా పురుషుల ఓట్లు 22340, మహిళల ఓట్లు 20990 ఉన్నాయి. గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పురుషులు 17319 మంది, మహిళలు16318 మంది మొత్తం 33638 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకు



న్నారు. మండలంలో 58 పోలింగ్ కేంద్రాలు అధికారులు ఏర్పాటు చేయగా 240 మంది సిబ్బంది ఎన్నికల విధులను నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. మండలంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా అధికారులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మోమిన్‌పెట్ సీఐ ఆంజనేయులు ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు తుమ్మలపల్లి గ్రామంలో ఓ పోలింగ్ బూత్‌లో విధుల్లో ఉన్న ఎన్నికల సిబ్బంది ఒకరిపై బూత్ ఏజెంట్లు అభ్యంతరం తెలపడంతో ఎంపీడీవో రాజ మల్లయ్య, తహసీల్దార్, సీఐ ఆంజనేయులు ఆయనను విధుల నుండి తప్పించి వేరొకరిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా సహకరించాలని ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. మండల కేంద్రంలో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ మండల కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కుటుంబంతో కలిసి ఓటేసిన ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి







నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలం ఇందర్‌చెడ్ గ్రామంలో తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, అతని సతీమణి ఆర్తిరెడ్డి, తల్లి జడ్పీటీసీ ప్రమోదినిరెడ్డి, తండ్రి విఠల్‌రెడ్డి, సోదరుడు రితేష్‌రెడ్డిలతో కలిసి ఓటు వేశారు. మంత్రి మహేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్ భర్త పరిమళ్ గుప్తతో కలిసి తాండూరు పట్టణంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సునీతా సంపత్, డాక్టర్ సంపత్‌కుమార్, కుమారులు తాండూరు పట్టణంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణానికి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, రాజకీయ నేతలు, ప్రముఖులు పట్టణంలోని వివిధ ప్రాంతాలలో నాయకులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న పట్నం నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి కోస్గి మండలం, మీర్జాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని ఓటు హక్కు కలిగిన ప్రజలందరూ తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్

నవతెలంగాణ-మర్పల్లి

మండల కేంద్రంలో గురువారం మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.





మండల కేంద్రంలో గురువారం ఓటర్లతో ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడారు.

నవతెలంగాణ-మర్పల్లి



పరిగి పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, ప్రతిమ రెడ్డి దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నవతెలంగాణ-పరిగి



పరిగి పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నెంబర్ 1లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మారుతి కిరణ్ భూనేటి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నవతెలంగాణ-పరిగి



మండల పరిధిలోని శివరెడ్డి పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి సతీ మణి ఉమా రెడ్డి కుటుంబ సభ్యుల తోకలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నవతెలంగాణ-పరిగి



పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, దీప్తిరెడ్డి దంపతులు, మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్‌రెడ్డి సతీమణి గిరిజాదేవి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నవతెలంగాణ-పరిగి



మండల కేంద్రంలో మర్పల్లి సర్పంచ్ మెహముదాబి కాంగ్రెస్ జిల్లా నాయకులు సుభాష్‌యాదవ్ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

నవతెలంగాణ-మర్పల్లి



మండలకేంద్రంలో అంగన్‌వాడీ, ఆశాకార్యకర్తలు (బీఎల్ఓలు) విధుల్లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నవతెలంగాణ-కుల్కచర్ల



మండలం తిర్మలాపూర్ గ్రామంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

నవతెలంగాణ-కుల్కచర్ల



మొదటిసారి ఓటు వేసినందుకు ఎంతో సంతోషంగా ఉంది.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైంది. ఓటును డబ్బులకు, మద్యానికి అమ్ముకోకూడదు. అభివృద్ధి చేసే వారికి ఓటు వేయాలి. మొదటిసారి నా ఓటును నాకు నచ్చిన అభ్యర్థికి స్వేచ్ఛగా వేశాను.

కొత్త ఓటర్ పావని గౌడ్

నవతెలంగాణ-పరిగి

ఓటింగ్‌కు పోటెత్తిన ఓటర్లు..ప్రశాంతంగా పోలింగ్

- **పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు**
- **పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు**







నవతెలంగాణ-పరిగి

పరిగి నియోజకవర్గంలో గురువారం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఉదయం 9 గంటల వరకు ఓటింగ్ మందకోడిగా కొనసాగింది. 9 గంటల నుండి అనూహ్యంగా ఓటింగ్ శాతం పుంజుకుంది. ముఖ్యంగా యువత ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపించారు. వృద్ధులు, వికలాంగులను వీల్ చైర్స్ ద్వారా పోలి కేంద్రాలకు తీసుకు వెళ్లి ఓట్లు వేయించారు. పరిగి పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల పోలింగ్ బూత్ దగ్గర బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు తరచు బూతు దగ్గరకు రావడంతో పోలీసులు వారిని చెదరగొట్టారు. ఈ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ బాలుతల ఉన్నత పాఠశాలలో సాయంత్రం 5 దాటినా ఓటర్లు లైన్‌లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల పరిధిలోని నజీరా బాత్ తండా గ్రామపంచాయతీలోని 204 పోలింగ్ బూత్‌లో 6 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. 2018లో 75.83 శాతం ఓటింగ్ శాతం నమోదు కాగా ఈసారి అనూహ్యంగా ఓటింగ్ శాతం తగ్గింది. పరిగి నియోజకవర్గంలో ఉదయం 9 గంటలకు 8 శాతం, 11 గంటలకు 22.04 శాతం, 1 గంటలకు 46.19 శాతం, 3 గంటలకు 58.65 శాతం పోలింగ్ నమోదయింది.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు







నవతెలంగాణ-కోట్‌పల్లి

కోట్‌పల్లి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మొత్తం 18 గ్రామ పంచాయతీలకు గాను 26 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. వికారాబాద్ నియోజకవర్గంలో మొత్తం 12 గ్రామపంచాయతీలకు గాను 18 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. అందులో మొత్తానికి 14, 663 ఓటర్లకుగాను 77 శాతం మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. తాండూర్ నియోజకవర్గంలో మొత్తం 6 గ్రామ పంచాయతీలకు గాను 6,052 మంది ఓటర్లకు 8 బూతులు నిర్వహించగా 80 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తహసీల్దార్ ఆశాజ్యోతి తెలిపారు.

దోమ మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్







- **పలు గ్రామాల్లో ఈవీఎంల మొరాయింపు**
- **పోలింగ్ కేంద్రల వద్ద పోలీసుల అలసత్వం**

నవతెలంగాణ-దోమ

మండలంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అయినపూర్ గ్రామంలో సల్ప ఉద్రిక్తతో పాటు ప్రశాంతంగా పోలింగ్ ముగిశాయి. పాలేపల్లి, మైలారం గ్రామాల్లో ఎన్నికల సిబ్బంది మాక్ పోలింగ్ ఓట్లను క్లియర్ చేయకపోవడంతో ఈవీఎంల మొరాయింపుతో 7.40 నిమిషాలకు పోలింగ్ ప్రారంభమైంది. ఆయా పోలింగ్ బూతుల్లో ఓటు హక్కు వినియోగించు కోవడానికి ఓటర్లు బారులు తీరారు. వాలంటీర్ల సాయంతో వృద్దులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

"అయినాపూర్ గ్రామంలో సల్ప ఉద్రికత".

దోమ మండల జడ్పీటీసీ నాగిరెడ్డి ఐనాపూర్ గ్రామానికి పోలింగ్ బూతులు పరిశీలించడానికి రావడంతో ప్రతిపక్ష నాయకులు వాగ్వాదానికి దిగారు. దోమ ఎస్సై రవి గౌడ్ ప్రతిపక్ష నాయకులను రెచ్చగొట్టడంతోనే దోమ జడ్పీటీసీ నాగిరెడ్డిపై సల్ప ఉద్రిక్తత నెలకొందని బీఆర్ఎస్ అధికార పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దోమ, దాదాపూర్ పోలింగ్ బూత్‌లో పోలీసుల వైఫల్యం కారణంగా ఓటర్లు తోసుకున్నారు. అంతలోనే పోలీసులు ఇరు వర్గాల నాయ కులను సముదాయించడంతో సమస్య సద్దుమని గింది. అన్ని గ్రామాల్లోని పోలింగ్ బూత్‌ల్లో ఈవీఎంలు నెమ్మదిగా పని చేయడంతో ఓటర్లు రాత్రి 7 గంటల వరకు లైన్‌లో గంటల తరబడి నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

తాండూరు మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్





- **మండలంలో 76 శాతం పోలింగ్ అయినట్టు అంచనా**

నవతెలంగాణ-తాండూరు రూరల్

తాండూరు మండలంలో 50 పోలీస్ స్టేషన్‌లో కలిపి 76 శాతం ఓట్లు పోలైనట్లు అంచనా. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగిన ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం నుండి 12 గంటల వరకు 30 శాతం నమోదైంది. మధ్యాహ్నం నుండి సాయంత్రం 6 గంటల వరకు 40 శాతానికి పైగా ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. నేడు జరిగిన ఫలితాలు వచ్చేనెల 3న విడుదల కానున్నాయి. అప్పటిదాకా ఓటర్లు వేచి చూడాల్సి ఉంది.

టెన్షన్..టెన్షన్



- ఏవీఎంలో ప్రజా తీర్పు నిక్షిప్తం
- 3న తేలనున్న నేతల భవితవ్యం
- స్ట్రాంగ్‌రూంకు ఈవీఎంలతో చేరిన ఎన్నికల సిబ్బంది
- ప్రశాంతంగా ముగిసిన పోలింగ్
- ఇ.పట్నం నియోజకవర్గంలో 74.82శాతం నమోదు
- కలెక్టరేట్‌లో పోలింగ్ సరళి పరిశీలన

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

శాసనసభ ఎన్నికల్లో పోటీ పడిన అభ్యర్థులకు ప్రజలు తమ ఓటు ద్వారా ఇచ్చిన తీర్పు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్(ఈవీఎం)లో నిక్షిప్తమై ఉంది. శాసనసభ నోటిఫికేషన్ వెలువడిన మరుసటి రోజు నుంచి నెల రోజులుగా కొనసాగుతున్న ఎన్నికల ఉత్కంఠకు తెర దించేందుకు మరో మూడు రోజులే మిగిలి ఉన్నాయి. కాగా, గురువారం జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఇబ్రహీంపట్నంలో 343 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. ఓటేసేందుకు సాయంత్రం 5 గంటల వరకు సమయమున్నా.. కొన్ని కేంద్రాల్లో పావుగంట ముందే ముగిసింది.

మరికొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఐదు గంటలలోపు కేంద్రాలకు వచ్చిన ఓటర్లను పోలింగ్ కేంద్రంలోకి అనుమతించారు. దీంతో ఆయా కేంద్రాల్లో సాయంత్రం దాదాపు 7.30 గంటల వరకు పోలింగ్ కొనసాగినట్టు అధికారులు పేర్కొంటున్నారు. నియోజకవర్గంలో మొత్తం 343 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఒక్కో కేంద్రంలో నలుగురు, ఐదుగురు సిబ్బందిని నియమించారు. అన్ని కేంద్రాల వద్ద వివిధ కంపెనీలకు చెందిన కేంద్ర బలగాలతో పాటు రాష్ట్ర పోలీసులను బందోబస్తుగా నియమించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

జిల్లాలో పోలింగ్ ఇలా

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మొత్తం పురుషులు 1,65,760మంది ఉండగా, మహిళలు 1,61,786 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఇతరులు 37 మందితో కలిపి మొత్తం 3,27,583 మంది ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గంలో 74.82 శాతం పోలింగ్ నమోదైంది.

కలెక్టరేట్‌లో పోలింగ్ సరళి పరిశీలన..

జిల్లాలో జరుగుతున్న పోలింగ్ సరళిని కలెక్టరేట్ సమావేశ మందిరంలోని కంట్రోల్ రూం నుంచి పరిశీలించారు. జిల్లాలో వెబ్‌కాస్టింగ్ చేపట్టిన పోలింగ్ కేంద్రాల పరిధిలో జరిగిన ఓటింగ్ తీరును కలెక్టర్ భారతి హెూలీ కేరీ ఎన్నికలను ప్రత్యక్షంగా వీక్షించారు. కాగా, ఆయా పీఎస్‌లలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే సమాచారం అందించి పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించారు. అక్కడక్కడ జరిగిన చదురు మాదురు ఘటనలను నివారించేందుకు రాచకొండ పోలీస్ కమిషనర్ చౌహన్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని పలు పోలీస్ స్టేషన్లను ఆయన సందర్శించారు.

కౌంటింగ్ కేంద్రాలకు యంత్రాలు..

శాసన సభ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించిన పోలింగ్ సిబ్బంది ప్రక్రియ ముగిసిన వెంటనే ఓటింగ్ యంత్రాలను కౌంటింగ్ కేంద్రానికి తరలించారు. వీవీప్యాట్, ఈవీఎంలకు సీల్ వేసి వారికి కేటాయించిన వాహనాల్లో జిల్లా కేంద్రంలోని సీవీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో భద్ర పర్చేందుకు తీసుకెళ్లారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పోలింగ్ సిబ్బంది స్ట్రాంగ్ రూం కేంద్రానికి వచ్చేందుకు రాత్రి వరకు సమయం పట్టింది. దీంతో ఆయా సిబ్బంది ఉన్నతాధికారులకు సమాచారం ఆలస్యంగా ఇవ్వాల్సి వచ్చింది.

అభ్యర్థుల్లో టెన్షన్..3న తేలనున్న భవిత

అసెంబ్లీ బరిలో నిలిచిన అభ్యర్థుల్లో గెలుపోటములపై టెన్షన్ మొదలైంది. పోలింగ్ ప్రారంభం నుంచి ముగిసే వరకు తీరిక లేకుండా గడిపిన అభ్యర్థులు ప్రస్తుతం టెన్షన్..



టెన్షన్‌గా..గడుపుతున్నారు. గత నెల రోజుల నుంచి ప్రతీరోజూ తీరక లేకుండా ప్రజల వద్దకు వెళ్లి ప్రచారం చేపట్టిన అభ్యర్థులు వారిచ్చిన తీర్పు కోసం ఊపిరి బిగపట్టుకొని ఎదురుచూస్తున్నారు. కొందరు అభ్యర్థులు మీ పోలింగ్ కేంద్రం పరిధిలో ఏ గుర్తుకు ఎక్కువ ఓట్లు పడ్డాయి. మీ గ్రామాల్లో ఏ పార్టీపై ప్రజలు ఆసక్తితో ఉన్నారనే విషయం కూడా అడిగి తెలుసుకుంటున్నారు. కొందరైతే ఏకంగా ఆయా గ్రామాల్లో ఉన్న తన సహచర వ్యక్తులకు ఫోన్ చేసి మీ గ్రామంలో ఓట్లు ఏటువైపు పడ్డాయని మరి అడిగి తెలుసుకుంటూ లెక్కలేసుకుంటున్నారు. ఈ ఉత్కంఠకు తెరపడాలంటే ఈ నెల 3 వరకు ఆగాల్సిందే.











కొత్తూరులో ప్రశాంతంగా పోలింగ్

- గూడూరులో ఆలస్యంగా కొనసాగుతున్న పోలింగ్
- లైట్లు వేసి ఓటర్లను ఆరు బయట కూర్చొబెట్టిన అధికారులు
- వీల్ చైర్ లేక ఇబ్బందులు పడ్డా వికలాంగులు
- 76శాతం పోలింగ్ నమోదు
- భారీగా మోహరించిన కేంద్ర బలగాలు

నవతెలంగాణ-కొత్తూరు

కొత్తూరులో ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగాయి. ఉదయం నుంచి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపారు. ఉదయం తొమ్మిది గంటల సమయానికి పోలింగ్ బూతుల వద్ద ఓటర్లు భారీగా బారులు తీరారు. మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నందుకు భారీ సంఖ్యలో క్యూ లైన్‌లో నిల్చున్నారు. వృద్ధులకు సరిపడా వీల్ చైర్లు లేకపోవడంతో



ఇముల్ నర్వ గ్రామంలో వికలాంగులు వేచి ఉండాల్సి వచ్చింది. మధ్యాహ్నం సరికి 50శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గూడూరు తిమ్మాపూర్ లలో సమయం దాటిన తర్వాత కూడా ఓటర్లు బారులు తీరారు. గూడూరులో చీకటి పడడంతో వీధిదీపాలను అమర్చి ఓటర్లను ఆరుబయట క్యూ లైన్ లో కూర్చోబెట్టారు. అక్కడ రాత్రి 10 గంటల వరకు పోలింగ్ కొనసాగే అవకాశం ఉంది. ఎన్నికల సమయం దాటిన తర్వాత 76శాతం ఓటింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. గూడూరు తిమ్మాపూర్ లో ఓటింగ్ పూర్తి కాకపోవడంతో ఇంకొంచెం ఓటింగ్ శాతం



పెరిగే అవకాశం ఉంది. సిద్దాపూర్ పోలింగ్ బూతులో అధికారులు నిర్లక్ష్యంతో ఒక మహిళ ఓటు వేయడానికి రావడంతో తన ఓటుకు బదులుగా మరొక మహిళ ఓటును రౌండ్ ఆఫ్ చేశారు. దీంతో సదరు మహిళ తమ కుటుంబ



సభ్యులకు తెలపడంతో పోలింగ్ బూత్ వద్ద కొద్దిసేపు గందరగోళం ఏర్పడింది. చివరికి సదరు మహిళలను గుర్తించి ఇరువురి సమ్మతితో అట్టి మహిళకు ఓటు వేసేందుకు అనుమతించారు.

పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు గట్టి నిఘా

పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఎలాంటి అల్లర్లు జరగకుండా పోలింగ్ బూతుల వద్ద కేంద్ర బలగాలను మోహరించారు. డిసిపి నారాయణ రెడ్డి, ఏసిపి లు రామచంద్ర రావు, భాస్కర్ రెడ్డి, సిఐ శంకర్ రెడ్డిలు బూతులను సందర్శించి శాంతియుతంగా ఎన్నికలు జరిగేందుకు బందోబస్తు ఏర్పాటు చేశారు.



ఓటు వినియోగించుకున్న వృద్ధురాలు



ఓటు వినియోగించుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి కిషన్‌రెడ్డి



ఓటు వినియోగించుకున్న సీపీఐ(ఎం) అభ్యర్థి యాదయ్య



ఓటు వినియోగించుకున్న టాలీవుడ్ హీరో వెంకటేశ్



ఓటు వినియోగించుకున్న మిమిక్రి యాక్టర్ శివారెడ్డి



ఓటు వినియోగించుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి అంజయ్య యాదవ్



ఓటు వినియోగించుకున్న కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి



ఓటు వినియోగించుకున్న సినీ నటుడు బండ్ల కుటుంబసభ్యులు



ఓటు వినియోగించుకున్న రంగారెడ్డి కలెక్టర్



ఓటు వినియోగించుకున్న వికారాబాద్ కలెక్టర్



ఓటు వినియోగించుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాష్‌గౌడ్



ఓటు వినియోగించుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డి



ఓటు వినియోగించుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి సబితా, కుటుంబసభ్యులు



ఓటు వినియోగించుకున్న మంత్రి మహేందర్‌రెడ్డి, కుటుంబసభ్యులు



ఓటు వినియోగించుకున్న కాంగ్రెస్ అభ్యర్థి గడ్డంప్రసాద్



ఓటు వినియోగించుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి మెతకు ఆనంద్, కుటుంబసభ్యులు







ఓటు వినియోగించుకున్న మాజీ సీఎస్



ఓటు వేయడానికి చిన్నారితో వచ్చిన మహిళ



ఓటు వేయడానికి చిన్నారితో వచ్చిన మహిళ



ఓటు వినియోగించుకున్న జడ్పీచైర్‌పర్సన్ అనితారెడ్డి

ఓటు హక్కు వినియోగించుకోవడం ఆనందంగా ఉంది

నవతెలంగాణ-కొత్తూరు



సోదరులు ఒకేసారి మొదటిసారిగా తమ ఓటు హక్కును వినియోగి ంచుకున్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గోదా రాహుల్ గౌడ్, గోదా వరుణ్ గౌడ్ తిమ్మాపూర్ పోలింగ్ బూతులో మొదటిసారిగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, తమకు నచ్చిన వ్యక్తికి ఓటు వేశామని అన్నారు. మా ఇద్దరికీ ఒకే సారి ఓటు వేసే అవకాశం రావడం తమకు ఎల్లకాలం గుర్తుండి పోతుందని అన్నారు.

శంషాబాద్‌లో 10 వేల మెజారిటీ ఖాయం

● మండల కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్



నవతెలంగాణ-శంషాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మండలంలో కాంగ్రెస్ పదివేల మెజార్టీ సాధిస్తుందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శేఖర్‌యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం నర్క్యాడ గ్రామంలో జరిగిన ఎన్నికల తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొండపల్లిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన రేవంత్‌రెడ్డి బహిరంగ సభలో 10వేల మెజార్టీ శంషాబాద్ మండలం నుంచి ఇస్తున్నానని హామీ ఇచ్చామని గుర్తు చేశారు. ఈ మేరకు పది వేల మెజార్టీ ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తొంట అశోక్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న టైగర్ భూమొల్ల కృష్ణయ్య



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

వికారాబాద్ మండలంలో టైగర్ భూమొల్ల కృష్ణయ్య తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మంచి నాయకుడిని ఎన్నుకోవాలన్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న వడ్ల నందు



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

దారూర్ మండలంలోని కొండాపూర్ కలాన్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు వడ్ల నందు స్థానిక గ్రామ సర్పంచ్ పరమేష్‌తో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలి

● వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

ఎలక్షన్లు ప్రశాంతంగా జరుపుకోవాలని, ఎవరైనా గొడవలకు దారి తీసే వ్యాఖ్యలు చేసిన ఎలక్షన్ నిబంధనలు పాటించకపోయినా చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకుంటామని వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి హెచ్చరించారు. గురువారం ఆయన మాట్లాడుతూ అందరూ ఓటు వేయాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు పాటించాలని తెలిపారు.



శంషాబాద్‌లో ప్రశాంతంగా ఎన్నికలు



నవతెలంగాణ-శంషాబాద్

తెలంగాణ అసెంబ్లీకి జరిగిన ఎన్నికలు గురువారం శంషాబాద్‌లో ప్రశాంతంగా ముగిశాయి. ప్రధాన పార్టీలు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం హెూరా హెూరి పోరు సాగింది. శంషాబాద్ మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ పాలమా కుల గ్రామంలో ఓటర్లు బార్లు తిరిగి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక్కడ పోలింగ్ బూత్ నెంబరు 519 ఈవీఎం పని చేయకపోవడంతో మళ్లీ కొత్తది అమర్చారు. దీనికోసం అరగంట సమయం వృథా అయ్యింది. రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి టీ ప్రకాష్ గౌడ్, బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి, బీఎస్పీ అభ్యర్థి రాచమల్ల జయసింహ జరుగుతున్న ఎన్నికల సరళిని స్వయంగా పరిశీలించారు. పాలమాకుల గ్రామంలో బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఆధిపత్య పోరు నడిచింది. గ్రామ సర్పంచ్ పంతంగి సుష్మ రాజగోపాల్ తనకు పోలింగ్ ఏజెంట్‌గా ఉండడానికి ఎన్నికల కమిషన్ అనుమతి ఇచ్చినప్పటికీ స్థానిక అధికారులు అనుమతి ఇవ్వలేదని అన్నారు. అధికార పార్టీ నాయకులకు అధికారులు సహకరిస్తున్నారని ఆరోపించారు. మండలంలో కన్నా మున్సిపాలిటీ పరిధిలో పోలింగ్ శాతం తక్కువగా జరిగింది. నర్క్యాడ గ్రామంలో జడ్పీటీసీ నీరటి తన్వీరాజు ముదిరాజ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శేఖర్‌యాదవ్, బీజేపీ ప్రధాన కార్యదర్శి నాన్నవాళ్ల కుమార్‌యాదవ్, తమ ఓటు హక్కును వినియోగించు కోవడం తోపాటు ఓటర్లను పార్టీకి వేయాలని అభ్యర్థించారు. మండల పరిధిలోని పెద్ద తూప్ర గ్రామంలో దిద్యాల జయమ్మ శ్రీనివాస్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాలమాకులలో ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్‌గౌడ్‌తో స్థానిక నేతలు కే.శ్రావణ్‌కుమార్‌గౌడ్, గుడాల కృష్ణ పాల్గొన్నారు. శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ పెద్ద షాపూర్ గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కే.సుష్మ మహేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్‌యాదవ్, కౌన్సిలర్లు, స్వతంత్ర అభ్యర్థి కర్రె శ్రీనివాస్ పెద్ద షాపూర్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.









ప్రశాంతంగా జరిగిన పోలింగ్



గురువారం జిల్లాలో నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ప్రజలు చురుగ్గా ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఉదయం నుంచే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ఓటు వేసిన దంపతులు



ఎన్నికల సందర్భంగా గురువారం హైటెక్ సిటీ పరిధిలో దంపతులు ఓటు వేశారు.

ఎర్రవల్లిలో ఘర్షణ

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ మండలం ఎర్రవల్లి గ్రామంలో బూత్ ఏజెంట్‌గా ఉండి ఒక పార్టీకి ఓటు వేయమని సిగ్నల్ చూపిస్తున్నారని ఇతర పార్టీ నాయకులు ఆందోళన చేశారు. ఒకరిని ఒకరు దూషించుకున్నారు. దాంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. వెంటనే అలర్ట్ అయిన పోలీసులు ఇరు పార్టీల నాయకులని సంజాయించి, ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా తగు చర్యలు తీసుకున్నారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం

- మల్ రెడ్డి రంగారెడ్డి



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ తోర్రుర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. గెలుపుపై ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఓటు వేసిన కొత్త ఓటర్లు





నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి డివిజన్ డోయేన్స్ టౌన్‌షిప్‌లోని విద్యాంజలి స్కూల్ లో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, యువజన నాయకులు ఆదిల్‌పటేల్, హాఫిజ్ పేట్ డివిజన్ అధ్యక్షుడు బాలింగ్ గౌతమ్ గౌడ్ దంపతులు హాఫిజ్ పేట్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కొత్త ఓటర్లు పల్లె భార్గవి, మైదం శెట్టి మేఘన, కే అభినవ్, వనం వినీల, నేనావత్ స్నేహ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఓటును ఉపయోగించుకోవడం ఆనందంగా ఉండన్నారు.







వికారాబాద్ జిల్లాలో పోలింగ్ జోరు







నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం నుంచే ఓటర్లు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు వచ్చారు. మహిళలు చంటి పిల్లలతో ఓటు వేశారు. వృద్ధులు సైతం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొడంగల్ జూనియర్ కళాశాల పోలింగ్ స్టేషన్‌లో 3 నెలల పాపతో వచ్చిన దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. తాండూర్ లోని సాయిపూర్ నంబర్-1 స్కూల్ పోలింగ్ స్టేషన్‌లో వికలాంగుడు ఓటు హక్కు వినియోగించుకున్నారు. తాండూర్‌లోని సాయిపూర్ నంబర్-1 స్కూల్ పోలింగ్ స్టేషన్‌లో ముస్లిం మైనార్టీలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. పెద్దేముల్ మండలంలోని మంబాపూర్ గ్రామం పోలింగ్ స్టేషన్‌లో వృద్ధురాలు తన ఓటు హక్కు వినియోగించుకుంది. మోమిన్‌పేట మండలంలోని తన స్వగ్రామం అయిన చీమలదరిలో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి గొర్ల కాడి క్రాంతి కుమార్ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. తాండూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు రాష్ట్ర గనుల, సమాచార శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్నం సునీత రెడ్డి దంపతులు, వారి కుమారుడు, బీఆర్ఎస్ యువనేత పట్నం రినీ ష్ రెడ్డి, మనిషా రెడ్డిలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మర్పల్లిలో గ్రంథాల కమిటీ మాజీ చైర్మెన్ కొండల్ రెడ్డి ఓటు వేశారు. దౌల్తాబాద్ పోలింగ్ స్టేషన్‌లో 80 ఏండ్ల వృద్ధురాలు నడవటానికి రాకపోయిన, కండ్లు కనబడకపోయినా పోలింగ్ కేంద్రానికి వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకుంది. బీఆర్ఎస్ నేత వడ్ల నందు తన ఓటు వేశాడు.



















ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు





నవతెలంగాణ-శేరిలింగంపల్లి

తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నల్లగండ్ల గ్రామంలోని బూత్ నెంబర్ 33లో తన ఓటు హక్కును శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్, మసీద్‌బండలో శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్, అయన కుమారుడు బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయిబాబు ఖాజాగూడలో కుటుంబ సమేతంగా, చందానగర్‌లో మాజీ కౌన్సిలర్ సునీత ప్రభాకర్ రెడ్డిలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.





ఓటు వేసిన కాంగ్రెస్ అభ్యర్థి ప్రసాద్‌కుమార్



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ మర్పల్లిలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఓటు అనేది చాలా విలువైన ఆయుధమని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మంచి విషయం చెప్పారని అభి వృద్ధిని చూసి ఓటు వేయాలని చెప్పినందుకు ధన్యవాదాలని, తాను అనుకున్నట్టుగానే అభివృద్ధి చేసిన వారిని చూసి ప్రజలు ఓటు వేస్తారని అన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ నియోజకవర్గంలో సాయంత్రం 5 గంటల వరకు 70.5 శాతం నమోదయింది. పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పెద్దసంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. తొలిసారి ఓటు హక్కు వచ్చిన యువతీయువకులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపించారు. ఫలితంగా సాయంత్రం 5 గంటలకు ఓటింగ్ ముగిసేసరికి 70.5 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.



కొడంగల్ నియోజకవర్గంలో మొరాయించిన ఈవీఎంలు

నియోజకవర్గ వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్న వేళ పలు చోట్ల ఈవీఎంలు కొడంగల్ నియోజకవర్గంలో ఈవీఎంలు ఎక్కువ సమయం తీసుకోవడంతో ఓటర్లు అసహనం వ్యక్తం చేస్తూ గంటలకొద్ది సమయం లైన్లో వేచి ఉండవలసి వచ్చింది, 5 గంటలకు ముగించవలసిన పోలింగ్ కొన్ని పోలింగ్ కేంద్రాలలో రాత్రి 8 గంటల వరకు కొనసాగింది. దీంతో ఓటర్లు అధికారులపై అసహనం వ్యక్తం చేశారు.

కుల్కచర్ల మండలంలో ప్రశాతంగా ముగిసిన ఎన్నికలు





నవతెలంగాణ-కుల్కచర్ల

కుల్కచర్ల మండలంలో గురువారం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఉదయం 9 గంటల వరకు ఓటింగ్ మంద కోడిగా కొనసాగింది. 9 గంటల నుండి అనూహ్యంగా ఓటింగ్ శాతం పుంజుకుంది.





పరిగి మండలంలో ప్రశాతంగా ముగిసిన ఎన్నికలు







నవతెలంగాణ-పరిగి

పరిగి నియోజకవర్గంలో గురువారం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఉదయం 9 గంటల కోడిగా కొనసాగింది. 9 గంటల నుండి అనూహ్యంగా ఓటింగ్ శాతం పుంజుకుంది.





కుల్కచర్ల , చౌడాపూర్ మండలలాల్లో 59 వేల 495 మంది ఓటర్లు ఉండగా , 46 వేల 087 మంది ఓట్లు వేశారు . 77 శాతం పోలింగ్ నమోదైంది పాలైంది .పురుషులు 30 వేల 289 ఓటర్లు ఉండగా 23, 258 మంది ఓటు వేశారు . మహిళలు 19 వేల 202 ఉండగా 22 వేల 825 మంది ఓట్లు వేశారు . నలుగురు ట్రాన్స్ జెండర్స్ ఓటు వేశారు.

నవతెలంగాణ-కుల్కచర్ల

ఓటు హక్కును వినియోగించుకున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్



నవతెలంగాణ-బంట్వారం

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బంట్వారంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికలో మర్పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుర్గం చెరువు మల్లేశం గ్రామస్తులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయన మాట్లాడుతూ వికారాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్‌కే ప్రజలు ఎక్కువ మొత్తంలో ఓట్లు వేశామని ఆయనే భారీ మెజార్టీతో గెలుపొందుతారన్నారు. రాష్ట్రంలో హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ అన్నారు.

మండలంలో పోటా పోటీ



● 79 శాతం పోలింగ్

నవతెలంగాణ-పెద్దేముల్

మండలంలో పోటాపోటీగా ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కుని నిర్ణయించుకున్నారు. మండలంలో 79 శాతం పోలింగ్ జరిగినట్లు మండల ఎన్నికల సీఈవో అధికారి రవి తెలిపారు. ఎన్నికల పోలింగ్ సందర్భంగా మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా ఎస్సై కాశీనాథ్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

చౌడాపూర్ పోలింగ్ కేంద్రం వద్ద స్వల్ప ఉద్రిక్తత





నవతెలంగాణ-చౌడాపూర్

మండలవరిధిలో 175, 176 పోలింగ్ కేంద్రలవద్ద కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేయడంతో బీఆర్ఎస్ నాయకులు నిలదీశారు. దీంతో పోలింగ్ కేంద్రం వద్ద స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో ఇరువురి మధ్య తోపులాట జరగడంతో పోలీసులు ఇరువర్గల నాయకులను, కార్యకర్తలను చెదరగొట్టారు.అనంతరం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.



కుల్కచర్ల మండలం అంతారం గ్రామంలోని 119, 120వ పోలింగ్ కేంద్రాల్లో సరైన వసతులు కల్పించకపోవడంతో ఎండలో ఓటు వేయడానికి ఇబ్బంది పడుతూ బారులు తీరిన ఓటర్లు.

నవతెలంగాణ-కుల్కచర్ల



ఓటుతోనే మార్పు సాధ్యం. ఓటు ఆయుధం లాంటిది కనుక సేవ చేసే వారికి ఓటు వేశాను. మొదటిసారి ఓటు వేసినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఎవరు అధికారంలోకి వచ్చినా అభివృద్ధి చేయాలి. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలి. **కొత్త ఓటర్ తేజశ్విని**

నవతెలంగాణ-పరిగి

ఏడు గంటలలకే పోలింగ్ షురూ

- మొరాంచిన ఈవీఎంలు
- శేరిగూడ, ఖానాపూర్, రాయపోల్, నాగన్ పల్లి గ్రామాల్లో ఉద్రిక్తత
- ఖానాపూర్‌లో అరగంట ఆలస్యంగా పోలింగ్
- మాక్ పోలింగ్‌కు అంతరాయం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల మధ్య ఘర్షణ
- ఇరు వర్గాలపై స్వల్ప లాఠీ చార్జీ
- చెదర గొట్టిన పోలీసులు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

రంగారెడ్డి జిల్లాలో శాసనసభ ఎన్నికలకు ఉదయం 7గంటలకే పోలింగ్ మొదలైంది. పలువురు ప్రముఖులు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆరంభంలో ఈవీఎంలు మొరాయించాయి. పలు పార్టీల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. పోలీసులు లాఠీ చార్జీ చేసి చదరగొట్టారు. దాంతో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. ఉదయం కొద్దిగా మందకోడిగా పోలింగ్ కొనసాగింది. 11 గంటల నుంచి పుంజుకుంది. చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దాంతో ఎన్నికల అధికారులు, పోలీసులు, ప్రజలు, రాజకీయ పార్టీలు ఊపిరి పీల్చుకున్నాయి.

ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఖానాపూర్ 105లో ఉదయం మాక్ పోలింగ్ ఈవీఎం మొరాయించింది. పోలింగ్ ప్రారంభ సమయం ఆలస్యం అవుతుండటంతో పోలింగ్ కేంద్రం వద్ద ఆయా రాజకీయ పార్టీల ఏజెంట్లు, ఓటర్లు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కార్యకర్తల మధ్యన స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది. దాంతో పోలీసులు ఇరు వర్గాలను చదరగొట్టేందుకు స్వల్ప లాఠీచార్జి చేశారు. అదే విధంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శేరిగుడలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఓటర్లకు డబ్బులు పంచుతున్నారని ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడంతో ఘర్షణ దారి తీసింది.. దాంతో పోలీసులు ఇరు వర్గాలను చదరగొట్టారు. వెంటనే విషయం తెలుసుకున్న డీసీపీ అనురాధ, సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శేరిగూడ గ్రామానికి చేరుకొని గుంపులు, గుంపులుగా ఉన్న రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలును చేదరగొట్టారు. పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరంలో ఉన్న వ్యాపార సముదాయలను సైతం మూసివేయించారు. ఇరు గ్రామాల్లో పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. రాయపోల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుర్తుకు స్పష్టంగా మార్పు చేసి ఉన్నట్లు కనిపిస్తూ ఉండడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభ్యంతర వ్యక్తం చేశారు. వెంటనే ఈ మార్పును తీసివేయాలని కోరారు. దాంతో రాయపోల్ లోను స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది. చివరకు ఎన్నికల అధికారులు జోక్యం చేసుకున్నారు. బ్యాక్ సైడ్ వేసిన స్టాంపు తిక్కుగా పడటం వల్ల లైను కనిపిస్తుందే తప్ప ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించలేని సూచించారు. అయినా కాంగ్రెస్ నాయకులు వినకపోవడంతో మరో బ్యాలెట్ పేపర్‌ను అమర్చారు. నాగన్ పల్లిలోను బీఅర్ఎస్, కాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. రేపు కాస్టింగ్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న జిల్లా ఎన్నికల అధికారులు పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వడంతో క్షణాల్లో గ్రామాల్లో వాలిపోయి పరిస్థితులను చక్కదిద్దారు ఇబ్రహీంపట్నంలో రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహన్ పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు ఖానాపూర్ ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాలను తనిఖీ చేశారు అంతకుముందు డీసీపీ అనురాధ, క్రైమ్ బ్రాంచ్ ఏసీపీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అన్ని పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఎక్కడ చిన్న ఘర్షణ చోటు చేసుకున్నట్లు వార్తలు వినిపించిన వెంటనే అక్కడ క్షణాల్లో వాలిపోయారు. అక్కడి పరిస్థితులను చక్క దిద్ది, ఎన్నికల సిబ్బందికి ఎన్నికల నిర్వహించుకునే విధంగా సహకారాన్ని అందించారు.

షాద్‌నగర్‌లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్







గత అసెంబ్లీ ఎన్నికల్లో కంటే ఈసారి తగ్గిన పోలింగ్ శాతం

నవతెలంగాణ-షాద్‌నగర్

షాద్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. అక్కడక్కడ చెదురు మదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. మొత్తం 255 పోలింగ్ కేంద్రాల్లో సాగిన పోలింగ్ మధ్యాహ్నం వరకు చాలా మందకోడిగా సాగింది. రెండు గంటల తర్వాత కాస్త వేగం పుంజుకున్న గత అసెంబ్లీ ఎన్నికలతో పోల్చుకుంటే ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైనట్లు అధికారులు తెలిపిన వివరాలను బట్టి చూస్తే తెలుస్తుంది. పోలింగ్ నెమ్మదిగా సాగడం వల్లే ఓటర్లు గంటలు తరబడి క్యూలైన్లలో నిలబడ్డారు. ఓటు వేసేందుకు వెళ్లిన ఓటర్లను అధికారులు గుర్తింపు కార్డు విషయంలో కొంత ఇబ్బంది పెట్టడం వలన పోలింగ్ నెమ్మదిగా సాగినట్టు తెలుస్తోంది. ఇక అసెంబ్లీ బరిలో నిలిచిన అభ్యర్థులు తమ తమ స్వగ్రామాల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి అంజయ్య యాదవ్ కేశంపేట మండలం క్లాసికల్ పేట గ్రామంలో ఓటు వేశారు. కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ నందిగామ మండలంలోని వీర్లపల్లి గ్రామంలో కుటుంబంతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అందే బాబయ్య పట్టణ కేంద్రంలోని పోలింగ్ బూత్‌లో ఓటు వేశారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి విష్ణువర్ధన్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి పట్టణంలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. బీఎస్పీ అభ్యర్థి ప్రశాంత్ ముదిరాజ్ కొందుర్గు మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామంలో ఓటును వినియోగించుకున్నారు. అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థులు సైతం మరియు స్వగ్రామాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కుటుంబ సమేతంగా ప్రముఖులు

అసెంబ్లీ ఎన్నికల్లో పలువురు ప్రముఖులు కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రముఖ సినీ నిర్మాత నటుడు బండ్ల గణేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు వేసి అభిమానులతో ముచ్చటించారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి దూసకల్ గ్రామంలో ఓటు వేశారు. మాజీ ఎమ్మెల్యే టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు తన స్వగ్రామంలోని లింగారెడ్డి గూడాలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.



తలకొండపల్లి : ఓటు వినియోగించుకున్న జడ్పీటీసీ ఉప్పల వెకంటేశ్

ప్రశాంతంగా ఎన్నికలు









నవతెలంగాణ-ఆమనగల్



గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ఆమనగల్ కడ్తాల్ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద తమ ఓటుహక్కు వినియోగించుకోవడానికి ఓటర్లు బారులు తీరారు. గతంలో ఎన్నడూ లేని విధంగా యువతీ యువకులు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో జరిగిన ఎన్నికల సరళిని రాష్ట్ర ఎన్నికల పర్యవేక్షకులు పరిశీలించారు. ఓటు హక్కును వినియోగించుకోవడానికి వేల సంఖ్యలో వలస ఓటర్లు వందల వాహనాల్లో స్వంత గ్రామాలకు తరలి రావడంతో శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి వాహనాల రాకపోకలతో కిక్కిరిసి పోయింది. సాయంత్రం 5.20 గంటల వరకు ఎన్నికల అధికారి తెల్పిన వివరాల ప్రకారం కల్వకుర్తి నియోజకవర్గంలో 64.5 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. అడిషనల్ డీసీపీ నర్సింహ రెడ్డి ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐలు వెంకటేశ్వర్లు శివ ప్రసాద్, ఎస్ఐలు బాల్ రామ్, హరిశంకర్ గౌడ్ తదితరులు ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.











ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన సైకిళ్ల యాదమ్మ సోమవారం తెల్లవారుజామున అకస్మాత్తుగా మృతి చెందింది. విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ద్వారా రూ.3వేల గ్రామ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి రూ. 3వేలు, కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి రూ.5వేలు ఆర్థిక సాయంగా వారి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ రాఘవేంద్ర గౌడ్, యువ నాయకుడు నరసింహ, కృష్ణా రెడ్డి, కాకి కృష్ణ, తిక్కల వెంకటయ్య, కాకి లక్ష్మయ్య, వెంకట్ రెడ్డి, మీసాల రాములు, బోదాస్ జంగయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



ఓటును సద్వినియోగం చేసుకున్న బీఆర్ఎస్ నాయకుల టీం

నవతెలంగాణ-గండిపేట్

గండిపేట్ మండలంలో పోలింగ్ ప్రశాతంగా ముగిసింది. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ నిర్వహించారు. నార్సింగి, బండ్లగూడ, మణికొండ మున్సిపాలిటీల్లో ప్రముఖులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మణికొండ మున్సిపాలిటీలో ప్రముఖ సినీనటులు, హీరోలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఓటు వేశారు. కోకాపేట్ల్లో మాజీ జడ్పీటీసీ జ్యోతి ,మాజీ సర్పంచ్ ముంగి జైపాల్‌రెడ్డి, ఖానాపూర్‌లో మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా, గౌలిదొడ్డిలో చైర్‌పర్సన్ దార్గుపల్లి రేఖాయాదగిరి, బండ్లగూడల్లో మేయర్ మహేందర్ గౌడ్ దంపతులు, మంచిరేవులలో వైస్ ఛైర్మెన్లు మేకల ప్రవీణ్‌యాదవ్, సహాకార సంఘం వైస్ ఛైర్మెన్ కమలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులతో కలిసి, నార్సింగి వైస్ ఛైర్మెన్ వేంకటేష్‌యాదవ్, కోకాపేట్‌లో కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి, నార్సింగిలో కాంగ్రెస్



బండ్లగూడలో ఓటు వేసిన మేయర్ దంపతులు

నాయకులు, యూత్ నాయకులు, తమ విలువైన ఓటును సద్వినియోగం చేసుకున్నారు. బండ్లగూడలో కార్పొరేటర్లు, నార్సింగి, మణికొండలో కౌన్సిలర్లు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. పోలింగ్‌ను నిర్వహించేందుకు అధికారులు



ఓటు వేసిన ఛైర్‌పర్సన్ రేఖాయాదగిరి

తగిన చర్యలు తీసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండ ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ప్రజా సంఘాలనాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఓటు వేసిన బీఆర్ఎస్ నాయకులు ముక్తార్ పాషా, నాయకులు



ఓటు వేసిన మాజీ జడ్పీటిసి జ్యోతి జైపాల్‌రెడ్డి దంపతులు



నార్సింగిలో ఓటు వేసిన కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు దుద్దు సునీల్‌కుమార్







ఖానాపూర్‌లో ఓటు వేసిన మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా



ఓటు వేసన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



ఓటు వేసిన నార్సింగి కాంగ్రెస్ టీం






ఓటు వేసిన వైస్ ఛైర్మెన్ విష్ణువర్ధన్ రెడ్డి కుంటుబ సభ్యులు



కోకాపేట్‌లో ఓటు వేసిన కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి





ఓటు వేసిన రజక సంఘం అద్యక్షులు సింగారం మురలీ



నార్సింగిలో ఓటు వేసిన యూత్ యువకులు



నార్సింగిలో ఓటు వేసిన వైస్ ఛైర్మెన్ దంపతులు



ఖానాపూర్‌లో ఓటు వేసిన నర్సింహా కుటుంబ సభ్యులు



నార్సింగి ఓటు వేసిన కౌన్సిలర్లు